బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT

తెలంగాణ ,ఆంధ్ర
విలేకరులు కావలెను
WANTED REPORTER'S
విలేకరిగా నాకు అవకాశం ఏవరైన ఇస్తే బాగుండు అనుకునేవారికి.ఆ అవకాశం మా డైలీరిపోర్ట్ తెలుగు దినపత్రిక మరియు టీవీ చానల్ మీకు ఇస్తుంది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు, బ్యూరో లు, నియోజకవర్గాలు,మండలాల వారీగా కావలెను.
CONTACT US
www.dailyreporttelugu.com
+91 8501919707

సంపుటి: 1 సంచిక: 137 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ బుధవారం 18 -12-2024 వెల: 5/రూ -

వాళ్లు చెయ్యరు.. ఇతరుల్ని చెయ్యనివ్వరు..!

2లో

పింఛన్లపై 'కూటమి' కుట్ర: మల్లాది విష్ణు

తాడేపల్లి: వైఎస్ జగన్ హయాంలో పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఐదేళ్ల పాటు ఏ సమస్యా లేకుండా వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారన్నారు.

జేపీసీకి జమిలి బిల్లులు!

లోక్‌సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్

తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్

అనుకూలంగా 269 ఓట్లు.. వ్యతిరేకంగా 198 ఓట్లు

మొదటి అడుగులోనే లభించని 2/3 ఆధిక్యం!

టీడీపీ, శివసేన శిందే వర్గం సంపూర్ణ మద్దతు

దేశ హితం కోసమే జమిలి: అర్జున్‌రామ్ మేఘ్వాల్

గైర్హాజరైన 20మంది బీజేపీ ఎంపీలకు నోటీసులు

విస్తృత చర్చల నిమిత్తం జేపీసీ పరిశీలనకు బిల్లులు!

ఆకు పచ్చ- జమిలికి మద్దతు(269 మంది)

ఎరుపు- జమిలికి వ్యతిరేకం(198 మంది)

తెలుపు- ఓటింగ్‌కు గైర్హాజరు అయినవారు



న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను అర్జున్ రామ్ మేఘ్వాల్ కొట్టిపారేశారు. ఈ ఎన్నికలకు రాజకీయాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఉభయ సభల ఎన్నికలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు కేంద్ర జాబితాలోనే ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్రాల అధికారాలను, రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ఈ బిల్లులు దెబ్బతీయవని, దేశ హితం కోసమే జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

2లో

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ఉద్దేశంతో మోదీ సర్కారు చేపట్టిన 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'కు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ ఎట్టకేలకు మొదలైంది! ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాడివేడి చర్చ, బిల్లులను ప్రవేశపెట్టే తీర్మానంపై ఓటింగ్ అనంతరం.. జమిలి ఎన్నికలకు సంబంధించి అత్యంత కీలకమైన రెండు బిల్లులను కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లుల్లో ఒకటి.. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2024 కాగా, రెండోది కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లు, 2024.

అప్పుల లెక్కలు.. అన్నీ అబద్ధాల

శాసనసభలో హరీశ్ వర్సెస్ భట్టి

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ పరస్పర విమర్శలు

వాస్తవాలు నిరూపించేందుకు సిద్ధమంటూ సవాళ్లు

ఎఫ్ఆర్‌బీఎం కింద రూ.51,277 కోట్లు మాత్రమే అప్పు చేశామన్న భట్టి

గ్యారంటీల కింద రూ.61,991 కోట్లు,

గ్యారంటీ లేని రుణాలు రూ.10,999 కోట్లు సమీకరించినట్లు వెల్లడి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ.1,27,208 కోట్లు అప్పు చేసిందన్న హరీశ్

తాము పదేళ్లలో కేవలం రూ.4,17,496 కోట్లు మాత్రమే అప్పు చేసినట్లు వెల్లడి

హైదరాబాద్: గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేసిన అప్పులు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసిన అప్పులు.. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయాన్ని వేడెక్కించాయి. ఆరోపణలు.. ప్రత్యారోపణలు, సవాళు ... ప్రతి సవాళ్లతో స భ అట్టుడికింది. ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..గత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్‌రావుల మధ్య వాడివేడి వాదనలు కొనసాగాయి.

2లో

కనీసం వెయ్యి కోట్లయినా ఇవ్వండి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5,020 కోట్ల మేర పేరుకుపోయాయి

జీరో అవర్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ

వివిధ సమస్యలు ప్రస్తావించిన సభ్యులు

2లో

మా వాటా తేల్చాకే

జాతీయ స్థాయిలో నదుల అనుసంధాన ప్రక్రియకు సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నామని..

గోదావరి జలాల్లో ఛత్తీస్‌గఢ్ వాడుకోని 147 టీఎంసీలూ మాకే దక్కుతాయి

గోదావరి-కావేరి అనుసంధానంపై తేల్చిచెప్పనున్న ఆంధ్రప్రదేశ్

రేపు రాష్ట్రాలతో కేంద్రం సమావేశం

అమరావతి: జాతీయ స్థాయిలో నదుల అనుసంధాన ప్రక్రియకు సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నామని.. కానీ గోదావరి జలాల్లో తమ వాటా సంగతి తేల్చాకే గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ స్పష్టం చేయనుంది. అలాగే తెలంగాణలోని ఇచ్ఛంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాలను

రాజ్యాంగం వాళ్లకు ప్రైవేట్ జాగీరు!

కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం

పార్లమెంటునే మోసగించింది

ఆ ప్రయత్నాలను సాగనివ్వబోం

రాజ్యాంగంపై చర్చలో మంత్రి

కాంగ్రెస్ పార్టీపై, నెహ్రూ%-% గాంధీ కుటుంబంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం రాజ్యసభలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ పార్టీతో పాటు రాజ్యాంగాన్ని కూడా తమ వ్యక్తిగత జాగీరుగా ఆ కుటుంబం పరిగణించింది.

ఫార్ములా-ఈ కేసులో ఏ-1గా కేటీఆర్?

ఫార్ములా-ఈ కేసులో ఏ-1గా కేటీఆర్?

ఏ-2గా అర్వింద్ కుమార్.. ఏసీబీ నమోదు చేసే చాన్స్

కేటీఆర్‌పై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

ఏసీబీకి సీఎస్ శాంతికుమారి లేఖ

ఫార్ములా-ఈ నిధుల దుర్వినియోగం

కేసులో బీఆర్ఎస్ నేత చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం. ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో వచ్చిన అవినీతి ఆరోపణలపై

వాళ్లు చెయ్యరు.. ఇతరుల్ని చెయ్యనివ్వరు..!

(మొదటి పేజీ తరువాయి)

జైపూర్: రైతులకు అండగా ఉంటామంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నేతలు.. వాస్తవానికి అన్నదాతల కోసం ఏమీ చేయలేదని, ఇతరులను కూడా చేయనివ్వరని ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రాల మధ్య జలవివాదాలను పరిష్కరించడానికి బదులుగా ఆ పార్టీ రెచ్చగొడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరికి ఈస్టర్న్ రాజస్తాన్ కెనాల్ ప్రాజెక్టు(ఈఆర్‌సీపీ) ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈఆర్‌సీపీ అసంపూర్తిగా ఇంతకాలం నిలిచిపోవడానికి కాంగ్రెస్సే కారణన్నారు. చంబల్ నదీ పరివాహక ప్రాంతం నుంచి రాజస్తాన్‌లోని 13 జిల్లాలకు నీటిని అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. 'నీటి వివాదాలకు పరిష్కారం వెదకాలని కాంగ్రెస్ ఏనాడూ భావించలేదు. మన నదుల్లోని నీరు సరిహద్దులు దాటి వెళుతోంది. కానీ, మన రైతులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీనికి పరిష్కారం చూపడం ఇష్టం లేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల మధ్య నీటి పంపకం వివాదాలను ప్రేరేపిస్తోంది'అని ఆయన అన్నారు. రాజస్తాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం జైపూర్‌లో ఏర్పాటైన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ పైవ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రూ.46,300 కోట్ల విలువైన ఇంధనం, రహదారులు, రైల్వేలు, జల సంబంధం 24 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గుజరాత్ సీఎంగా ఉండగా నర్మదా నదీ జలాలను సద్వినియోగం చేసుకునేలా పలు ప్రాజెక్టులను తలపెడితే కాంగ్రెస్, కొన్ని ఎన్జీవోలు వాటిని అడ్డుకునేందుకు అనేక విధాలుగా ప్రయత్నించాయన్నారు.

రాజ్యాంగం వాళ్లకు ప్రైవేట్ జాగీరు!

(మొదటి పేజీ తరువాయి)

అందుకే కనీసం పార్లమెంటు అనుమతి కూడా లేకుండానే రాజ్యాంగంలోకి ఆర్టికల్ 35ఏను చొప్పించే దుస్సాహసానికి తెగబడింది. చివరికి పార్లమెంటును కూడా మోసగించిన చరిత్ర కాంగ్రెస్‌ది! రాజ్యాంగం పేరిట 75 ఏళ్లుగా లెక్కలేనన్ని ద్రోహాలకు పాల్పడుతూ వస్తోంది" అంటూ మండిపడ్డారు. స్వీయ రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఇష్టానికి సవరించిందంటూ పలు ఉదంతాలను ఉటంకించారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు గండికొట్టే తొలి రాజ్యాంగ సవరణతో దేశ మొదటి ప్రధాని నెహ్రూయే ఇందుకు తెర తీశారని ఆరోపించారు. "సంతుష్టికరణ రాజకీయాలకు కాంగ్రెస్ చిరునామా. ఓటు బ్యాంకుకు భంగం కలుగుతుందని ముస్లిం మహిళలకు ఏళ్ల తరబడి హక్కులను నిరాకరించిన చరిత్ర ఆ పార్టీది. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిచేందుకు 50 శాతం పరిమితిని అతిక్రమించేందుకు కూడా వెనకాడలేదు! తన పాలనలోని రెండు రాష్ట్రాల్లో రాజ్యాంగ విరుద్ధంగా మతాధారిత రిజర్వేషన్లు తెచ్చింది" అంటూ ఆరోపించారు. రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా రాజ్యసభలో జరిగిన రెండు రోజుల చర్చకు మంత్రి బదులిచ్చారు. బీజేపీకి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉన్నంత కాలం మతాధారిత రిజర్వేషన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ప్రకటించారు. వెనకబడ్డ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ఏనాడూ ప్రయత్నించలేదని షా ఆరోపించారు. ఎన్నికల ఓటమికి ఈవీఎంలను సాకుగా చూపడం ఇప్పటికైనా కాంగ్రెస్ మానుకోవాలని సూచించారు. ఉత్తరాఖండ్‌లో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లోనూ ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు.కేంద్రంలో దశాబ్దాల పాటు అధికారంలో ఉండగా కాంగ్రెస్ చేసిన నిర్వాకాల వల్లే మోదీ సర్కారు జమిలి ఎన్నికల బిల్లు తేవాల్సిన అవసరం ఏర్పడిందని రాజ్యసభ నాయకుడు జేపీ నడ్డా అన్నారు. మంగళవారం రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో చర్చలో ఆయన మాట్లాడారు. "లోక్‌సభకు, అన్ని అసెంబ్లీలకూ తొలుత ఒకేసారి ఎన్నికలు జరిగేవి. అప్పట్లో కాంగ్రెస్ పాలకులు తమకు ఇష్టం లేని రాష్ట్ర ప్రభుత్వాలను యథేచ్ఛగా కూలదోయడంతో జమిలికి బ్రేక్ పడింది" అని చెప్పారు. "ఎమర్జెన్సీ కాంగ్రెస్ చరిత్రపై చెరగని మచ్చ. అందుకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పిందనడం పచ్చి అబద్ధం. మైనారిటీల సంతుష్టీకరణ రాజకీయాల్లో భాగంగా మతాధారిత రిజర్వేషన్లకు కాంగ్రెస్ తెర తీయజూస్తోంది. ఆ ప్రయత్నాలను పలుమార్లు కోర్టులు అడ్డుకున్నా దాని తీరు మారడం లేదు. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370పై కాంగ్రెస్ వైఖరి మొదలుకుని షాబానో తీర్పును నిర్వీర్యం చేసేందుకు రాజ్యాంగ సవరణ దాకా ఇందుకు ఉదాహరణలెన్నో" అని నడ్డా ఆరోపించారు. వాటిపై ఆ పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ల మాటేమిటని కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేశ్ ప్రశ్నించారు. అవి కేవలం ఆర్థిక వెనకబాటు ప్రాతిపదికన కల్పించినవంటూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కల్పించుకున్నారు. సభను జైరాం తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కూడా సామాజిక, ఆర్థిక వెనకబాటు ప్రాతిపదికనే రిజర్వేషన్లు కల్పించింది తప్ప మతాధారితంగా కాదంటూ జైరాం బదులిచ్చారు. వారిద్దరి మధ్య వాడివేడి చర్చ సాగింది.

లోక్‌సభలో జమిలి బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది. ఈ మేరకు ఏసీబీకి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అనుమతి ఇచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ హయాంలో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేసిన అర్వింద్ కుమార్‌తో పాటు మరో ఇద్దరు అధికారులు ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ 1గా, అర్వింద్‌కుమార్‌ను ఏ2గా చేర్చనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. కాగా, అవినీతి ఆరోపణలపై ఎవరైనా ఎమ్మెల్యేను విచారించాలంటే రాష్ట్ర గవర్నర్ ముందస్తు అనుమతి తప్పనిసరి. కేటీఆర్‌ను ప్రశ్నించేందుకు గవర్నర్ ఇప్పటికే అనుమతిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో శాంతికుమారి.. గవర్నర్ అనుమతి గురించి తెలుపుతూ మంగళవారం ఏసీబీకి లేఖ రాశారు. రూ.55 కోట్ల ఫార్ములా–ఈ నిధుల దుర్వినియోగం కేసులో విచారణకు తమ ముందు హాజరు కావాలంటూ ఏసీబీ కేటీఆర్‌కు నోటీసులు పంపనుంది. మరోవైపు, పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం శాసనసభలోని సీఎం చాంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు.

అప్పుల లెక్కలు.. అన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

అసత్యాలతో ప్రజలను త ప్పుదోవ పట్టిస్తున్నారని పరస్పరం విమర్శించుకుంటూ వారివారి లెక్కలను సభ ముందుంచారు. 'రాజకీయాలు చేయటమే లక్ష్యంగా వ్యవహరించే హరీశ్‌రావు సభలో అన్నీ అబద్ధాలే చెబుతారు. ఏడాదిలో మేం చేసిన అప్పులపై ఆయన చెప్పే లెక్కలు సరికాదు. పదేళ్ల వారి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్దేందుకు కొంత అప్పు చేయక తప్పలేదు. ఇక పదేళ్ల వారి హయాంలో చేసిన అప్పుల లెక్కల్లోనూ ఆయనది ప్రజలను తప్పుదారి పట్టించే పద్ధతే. అందుకే మేం అధికారంలోకి రాగానే శ్వేతపత్రం రూపంలో వాస్తవాలను ప్రజల ముందుంచాం. మళ్లీ చర్చ పెడితే నిరూపించేందుకు సిద్ధం. బీఆర్ఎస్ నేతలు 10 సవత్సరాల పాలనలో తప్పులు చేసినందుకు గత డిసెంబర్‌లో జనం శిక్షించారు.ఆరు నెలల్లో పార్లమెంటు ఎన్నికలప్పుడు డిపాజిట్ దక్కకుండా వారికి మతిపోయేలా చేశారు. అయినా వారిలో మార్పు రాలేదు. ఆ పార్టీది భూస్వామ్య మనస్తత్వం. భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేయరా? అని ఖమ్మంలో ఓ విలేకరి అడిగినప్పుడు, వారికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పా. దాని ఆధారంగా ప్రివిలేజ్ మోషన్ ఇచ్చి, ఇప్పుడు అప్పుల మీద అవాస్తవాలు మాట్లాడితే ఇచ్చామంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వారికి అనుకూలంగా సభ నియమాలు రూపొందించుకున్నారు. వారి నిబంధనల్లోనే సభలోకి ప్లకార్డులు తీసుకురావద్దని ఉంది..కానీ నిన్న తీసుకొచ్చారు. వీరా నామీద ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది? వారి హయాంలో స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నప్పుడు బీఏసీలో పాటించిన పద్ధతినే మేం ఇప్పుడు అనుసరిస్తున్నాం. ఇప్పుడు ప్రసాద్‌కుమార్ స్పీకర్‌గా ఉన్నారు. వ్యక్తి మారారు తప్ప స్పీకర్ స్థానం అదే. ఆ స్థానాన్ని గౌరవించాలి కదా.. నిన్న బీఏసీలో కాగితాలు విసిరి బయటకొచ్చి ఏవేవో మాట్లాడుతున్నారు.

ఆ ప్రచారంలో వాస్తవం లేదు

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లు అప్పు చేసిందని విపక్షాలు చేసే ప్రచారంలో వాస్తవం లేదు. ఎఫ్ఆర్‌బీఎం కింద మేము రూ.51,277 కోట్లు మాత్రమే అప్పు చేశాం. గ్యారంటీల కింద రూ.61,991 కోట్లు, గ్యారంటీ లేని రుణా లు రూ.10,999 కోట్లు సమీకరించాం. మీ హయాంలో చేసిన అప్పుపై వడ్డీ రూపేణ రూ.66 వేల కోట్లు చెల్లించాం. మీరు పెట్టిపోయిన పెండింగు బిల్లులు రూ.40 వేల కోట్లలో ఇప్పటికి రూ.14 వేల కోట్లు చెల్లించాం.ప్రజల ఆస్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన ఔటర్ రింగురోడ్డును ఆ ప్రభుత్వం 30 ఏళ్ల లీజు పేరుతో అమ్ముకుంది. అదే పద్ధతిలో మేం వచ్చే 30 ఏళ్ల కాలానికి జీఎస్టీ లాంటి ఆదాయ వ్యవహారాలను ఏ అదానికో, అంబానికో లీజుకిస్తే రాష్ట్ర పరిస్థితి ఏం కావాలి?..'అని భట్టి నిలదీశారు.

పరిమితంగానే మా అప్పులు: హరీశ్‌రావు

'మా ప్రభుత్వం పరిమితంగా చేసిన అప్పును తప్పుడు లెక్కలతో పెంచి భూతద్దంలో చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అబద్ధపు అప్పుల బూచి చూపి ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఆటలు సాగనివ్వం. మేం చెప్పే లెక్కలే సరైనవని నిరూపించేందుకు సిద్ధం. సభలో ప్రత్యేక చర్చ పెట్టండి, ఆడిటర్లను, ఆర్థిక నిపుణులను పిలిపించుకోండి.. నేను చెప్పేవే సరైన లెక్కలని నిరూపిస్తాను.

జేపీసీకి జమిలి బిల్లులు!

ప్రధాని మోదీ సూచనల మేరకు.. ఈ బిల్లులను విస్తృత చర్చల నిమిత్తం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి నివేదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. జేపీసీలో దీనిపై విస్తృత చర్చలు జరుగుతాయని.. జేపీసీ నివేదికను క్యాబినెట్ ఆమోదిస్తుందని, అనంతరం ఈ బిల్లులపై సభలో మరోసారి చర్చ జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. కాగా.. తొలుత ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో దీనిపై ఓటింగ్ జరిగింది. దాంట్లో అనుకూలంగా 269 మంది ఓటు వేయగా, 198 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కాగా.. జమిలి ఎన్నికలకు పూర్తి మద్దతునిస్తున్నామని టీడీపీ నేత, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. తమ నేత చంద్రబాబు నాయుడు ఇలాంటి వినూత్న ఆలోచనల విషయంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు. 2024లో ఎన్నికలకు రూ.10వేల కోట్లకు పైగా ఖర్చయిందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే 40౹ ఖర్చు తగ్గిపోతుందని లా కమిషన్, నీతీ ఆయోగ్ నివేదికలు కూడా సమర్పించాయని గుర్తుచేశారు. లోక్‌సభలో నలుగురు సభ్యులను కలిగి ఉన్న వైసీపీ కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపింది. అలా తెలిపిన ఏకైన ఎన్డీయేతర పార్టీ వైసీపీనే కావడం గమనార్హం. లోక్‌సభలో సభ్యులే లేని బీజేడీ వైఖరి ఇంకా తెలియాల్సి ఉంది. ఆ పార్టీకి రాజ్యసభలో ఏడుగురు సభ్యులున్నారు. ఇక.. విప్ జారీ చేసినప్పటికీ అనేక మంది బీజేపీ సభ్యులే మంగళవారం ఓటింగ్ సమయంలో సభకు గైర్హాజరు కావడం గమనార్హం. అలా సభకు రాని 20 మంది బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ నోటీసులు పంపింది. మంగళవారం సభలో 467 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో మూడింట రెండువంతుల మంది అంటే.. 311 మంది! కానీ అనుకూలంగా వచ్చిన ఓట్లు 269 మాత్రమే. సాధారణంగా రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి సభలో మూడింట రెండొంతుల మంది సభ్యుల ఆమోదం అవసరం. బిల్లులను ప్రవేశపెట్టడానికి 2/3 మెజారిటీ అవసరం లేదుగానీ.. ఆ మెజారిటీని అధికార పక్షం ఇప్పుడే సమకూర్చుకోలేకపోవడం ఈ బిల్లు భవిష్యత్తును సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

15 పార్టీలు వ్యతిరేకం..32 అనుకూలం

కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ), సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, శివసేన (యూబీటీ), టీఎంసీ, అకాలీదళ్, ఎంఐఎం, ఐయూఎంఎల్, ఆరెస్పీ సహా 15 పార్టీలు ఈ బిల్లులను వ్యతిరేకించగా.. బీజేపీ, తెలుగుదేశం పార్టీ, శివసేన (శిందే వర్గం) సహా 32 పార్టీలు సమర్థించాయి. రాజ్యాంగ మౌలిక స్వభావంపై ఈ బిల్లులు దాడి చేస్తున్నాయని,



రాజ్యాంగంలోని కొన్ని అంశాలను పార్లమెంట్ కూడా మార్చలేదని కాంగ్రెస్ సభ్యులు మనీశ్ తివారీ, గౌరవ్ గొగోయ్ విమర్శించారు. రాష్ట్రాల ఎన్నికలను కూడా నిర్ణయించడం రాజ్యాంగానికి వ్యతిరేకమని మనీశ్ తివారీ మండిపడ్డారు. "ఇది రాజ్యాంగ వ్యతిరేక బిల్లు. దేశ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. మేం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. "కేంద్ర ప్రభుత్వం పడిపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎందుకు పడిపోవాలి?" అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రశ్నించారు. వేరొకరి టైమ్‌టేబుల్ కోసం.. ప్రజా తీర్పు మేరకు పాలన సాగిస్తున్నవారి టైమ్‌టేబుల్ ఎందుకు కుచించుకుపోవాలి?" అని నిలదీశారు. ఒకవేళ ప్రస్తుత వ్యవస్థను జమిలి ఎన్నికలతో మార్చేసినా.. భవిష్యత్తులో కేంద్రంలోగానీ, రాష్ట్రంలోగానీ ప్రభుత్వం కూలిపోతే మళ్లీ ఇదే తరహా గందరగోళం ఏర్పడుతుందని థరూర్ అభిప్రాయపడ్డారు. కాబట్టి ఇప్పుడు జరుగుతున్న వ్యవహారమంతా నిరర్థకం, నిష్ఫలమని వ్యాఖ్యానించారు. ఇక.. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారితీస్తాయని సమాజ్‌వాదీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ విమర్శించారు. దేశంలో భిన్నత్వాన్ని, సమాఖ్య స్ఫూర్తిని ఈ బిల్లు దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

మా వాటా తేల్చాకే

తరలించేందుకు అంగీకరించబోమని తేల్చిచెప్పనుంది. పోలవరం ప్రాజెక్టు కుడికాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయరుకు నీటిని తరలించి.. బనకచర్ల వరకు తీసుకెళ్లి.. అక్కడి నుంచి కావేరికి తరలించాలన్న తన ప్రతిపాదనను ఆమోదించాలని కోరనుంది. ఈ అనుసంధాన పథకంపై కేంద్ర జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) ఆధ్వర్యంలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గురువారం రాష్ట్రాలతో కేంద్రం సమావేశమవుతోంది. ఈ భేటీకి రాష్ట్రప్రభుత్వ సలహాదారు, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు వర్చువల్‌గా హాజరు కానున్నారు. నదుల అనుసంధాన ప్రక్రియ చేపట్టేముందు.. మూడు ప్రధానాంశాలపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఈ సందర్భంగా కోరనుంది. 'గోదావరి నదీ జలాల వివాద ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు.. గోదావరి జలాలపై ఆంధ్రప్రదేశ్ వాటా ఎంతో ఇప్పటికీ స్పష్టం కాలేదు. దీనిపై కేంద్ర జలశక్తి శాఖ తక్షణమే స్పష్టత ఇవ్వాలి. పైపై లెక్కలు వేసి.. బేసిన్ వారిగా గోదావరి జలాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని జలాలు నికరంగా వస్తాయో చెప్పకుండా.. నదుల అనుసంధానమంటే అంగీకరించేందుకు సిద్ధంగా లేం. కచ్చితంగా మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు గోదావరి జలాల్లో వాటాలెంతో తేల్చాల్సిందే. ఛత్తీసగఢ్ వినియోగించని 147 టీఎంసీలను ఎవరికీ చెందని గోదావరి జలాలుగా పరిగణిస్తామని కేంద్రం చెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఆ 147 టీఎంసీలూ దిగువ రాష్ట్రమైన మాకే దక్కుతాయి. గోదావరి జలాలను ఇచ్ఛంపల్లి నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తామంటే సమ్మతించం. ఇప్పటికే పోలవరం కుడి ప్రధాన కాలువ నుంచి వైకుంఠపురం ఎత్తిపోతల ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువకు గోదావరి జలాలను ఎత్తిపోసి వాటిని బొల్లాపల్లి రిజర్వాయరు మీదుగా బనకచర్ల రెగ్యులేటర్ ద్వారా పెన్నా నదితో అనుసంధానం చేసేందుకు మేం ప్రణాళికలు సిద్ధం చేశాం. ఈ పథకాన్ని అమలు చేస్తామంటేనే బేషరతుగా నదుల అనుసంధానానికి అంగీకరిస్తాం' అని భేటీలో తేల్చిచెప్పాలని ఆంధ్రప్రదేశ్ నిర్ణయించింది.ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు ఏకసభ్య కమిషన్‌ను నియామిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణను హైకోర్టు 2వారాలకు వాయిదా వేసింది.

పింఛన్లపై 'కూటమి' కుట్ర: మల్లాది విష్ణు

మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వృద్దులు, వికలాంగులు, వ్యాధిగ్రస్తులకు వాలంటీర్లు అండగా నిలిచారన్నారు. "చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థను బ్రేక్ చేశారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వాలంటీర్లను పక్కకు తప్పించారు. ఇది పెన్షన్‌దారులకు శరాఘాతంగా మారింది. చంద్రబాబు నిర్వాకంతో 44 మంది వృద్దులు పెన్షన్ల కోసం వెళ్లి మృతిచెందారు. ఎన్నికలకు ముందు పింఛన్లను వెయ్యి పెంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. ఒక చెత్తో ఇస్తున్నట్టు నటిస్తూ రెండో చేత్తో పెన్షన్లు తొలగిస్తున్నారు. 66 లక్షలకు పైగా పెన్షన్లు జగన్ హయాంలో అందించారు. ఇప్పుడు 3 లక్షలమంది పెన్షన్లను చంద్రబాబు తొలగించారు" అని విష్ణు మండిపడ్డారు."అధికారంలోకి వచ్చాక చంద్రబాబు వృద్దులు, వికలాంగుల ఆత్మగౌరవం దెబ్బ తీశారు. ఇంకా 2 లక్షల మంది పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఇవ్వకపోగా అదనంగా మరో మూడు లక్షల పెన్షన్లు తొలగించటం అన్యాయం.

కనీసం వెయ్యి కోట్లయినా ఇవ్వండి

హైదరాబాద్: విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5,020 కోట్ల మేర పేరుకు పోయాయని, అందులో కనీసం రూ.1,000 కోట్లయినా విడుదల చేయాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రభుత్వాన్ని కోరారు. 20 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల నిర్వహణ కష్టంగా మారిందని మంగళవారం జీరో అవర్ సందర్భంగా ఆయన అసెంబ్లీ దృష్టికి తెచ్చారు. విదేశీ విద్యానిధి పథకం కింద విద్యార్థికి రూ.20 లక్షలు మంజూరు చేసేందుకు రూ.5 లక్షలు కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని.. ఏపీ, తెలంగాణలో లక్షలాది మంది విద్యార్థులు ప్రయోజనం పొందారని గుర్తుచేశారు.

దివ్యంగులకు సమాన హక్కులు కల్పించడానికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు

నిర్మల జగ్గారెడ్డి, టీజీ ఐడిసీ చైర్మన్

దివ్యంగుల హక్కుల పై అవగాహన కోసమే అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

ఉన్నత స్థాయికి ఎదిగిన దివ్యంగులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టింది

-ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని దివ్యంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 17 (డైలీ రిపోర్ట్) : దివ్యంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిజిఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యంగులు తమకున్న అంగవైకల్యంతో కుంగిపోవద్దన్నారు. ఎంతోమంది దివ్యగులు తమ అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2014లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తన బ్యాచ్ కు చెందిన అజయ్ ఆరోరా 100 శాతం అందత్వంతో పంజాబ్ కేడర్ లో ఐఏఎస్ సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. అతను ప్రస్తుతం పంజాబ్లో క్యాడర్ ఐఏఎస్ గా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంతోమంది ఫారిన్ సర్వీస్ లో కూడా తమ బ్యాచ్ లో దివ్యంగులు ఎంపికైనట్లు తెలిపారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని దివ్యంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు దివ్యంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టీజీఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. దివ్యంగులకు దేవుడు ఇచ్చిన అంగవైకల్యానికి చూసి బాధపడొద్దని ,అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాలలో నైపుణ్యం సాధించి దివ్యంగులు ముందుకెళ్లాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ఉద్యోగాల మంజూరిలో దివ్యంగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. దివ్యంగులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోకి దివ్యగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా రాంపులు ఏర్పాటు చేయాలని దివ్యగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. దివ్యంగులకు ఉచిత న్యాయ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయవచ్చని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులందరికీ చట్టపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి దిగాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు),మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు , వివిధ దివ్యాంగు సంఘాల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి,, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల
సంగారెడ్డి జిల్లా
"సమిష్టి మరియు స్థిరమైన భవిష

హైదరాబాద్ లో జరిగిన గంగపుత్ర వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర డాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ తుంగతుర్తి సనత్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి నూతనంగా ఎన్నికైన డాక్టర్ల రాష్ట కార్యవర్గానికి అభినందలు తెలుపిన అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్య వికాసమునకు కృషి చేస్తూ నిరుపేద గంగపుత్ర వయోవృద్దులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు

డ్రైవింగ్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 17 (డైలీ రిపోర్ట్): మహిళలు డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం లో ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మోటర్ కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా , హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉందని సంగారెడ్డి నుండి గచ్చిబౌలి, హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలకు సుమారు 45 నిమిషాల్లో వెళ్లే అవకాశం ఉందన్నారు. హైదరాబాదు నుండి సంగారెడ్డికి ,సంగారెడ్డి నుండి హైదరాబాద్ ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఐటి ఉద్యోగులు రోజు రాకపోకలు సాగిస్తుంటారని వీరులో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులున్నారని , వీరు ఎక్కువగా క్యాబ్లలో ప్రయాణిస్తుంటారని అలాంటి వారికోసం మహిళా క్యాబ్ డ్రైవర్లు ఉంటే భద్రతతో కూడిన ప్రయాణం కొనసాగిస్తున్నామన్న ధీమా తో ఉంటారని, అలాంటి ఏర్పాట్లు చేయడం కోసం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా జిల్లాలో మహిళలకు కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడింగ్, లాంటి ఎన్నో రకాల శిక్షణలు ఇస్తున్నప్పటికీ మొట్టమొదటిసారిగా కార్ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించాలని సూచించగానే వెంటనే డ్రైవర్లను ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు డి ఆర్ డి ఏ ద్వారా చేపట్టాలని పిడిని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. తద్వారా తమ కుటుంబాలు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం డిఆర్డిఓ జ్యోతి, ఎస్బిఐ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ మంగా రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 18 న జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలు 2024

పరీక్షలు సంగారెడ్డి లోని సైన్స్ సెంటర్ నందు నిర్వహించబడును

సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 17(డైలీ రిపోర్ట్): సంగారెడ్డి బ్యూరో : పాఠశాల విద్య శాఖ మరియు తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ సంయుక్త నిర్వహణలో జీవ శాస్త్ర ప్రతిభ పరీక్షలు 2024 సంగారెడ్డి జిల్లాలోని సైన్స్ సెంటర్ నందు తేదీ 18-12-2024 నాడు ఉదయం 10:00 గంగుల నుండి 2 గంటల వరకు నిర్వహించబడును ఈ పోటీలకు సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల నుండి నాలుగు చొప్పున విద్యార్థులు (తెలుగు మీడియం -2 ఇంగ్లీష్ మీడియం -2) పాల్గొంటున్నారు మండల స్థాయి పరీక్షను 09-12-2024 నాడు నిర్వహించి మండల స్థాయిలో ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు 18-12-2024 నాడు జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నారు ఈ పరీక్షలకు రాష్ట్ర స్థాయిలో %ాజజు=ు% డైరెక్టర్ జిల్లా స్థాయిలో జిల్లా విద్య శాఖ అధికారి అనుమతులు ఇచ్చారని కాబట్టి సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో మొదటి మరియు ద్వితీయ స్థాయిలో వచ్చిన విద్యార్థిని విద్యార్థులు వారి గైడ్ టీచర్ల సహాయంతో రేపు సంగారెడ్డి జిల్లాలోని సైన్స్ కేంద్రానికి ఉదయం 10 గంటలకు రావాల్సిందిగా తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొత్త మురళి మరియు జిల్లా కోశాధికారి కే శ్రీనివాసచార్యులు గార్లతో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల రామక్రిష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

కొండకల్ గ్రామంలో అయ్యప్ప మహా పడి పూజ

శంకర్పల్లి డిసెంబర్ 17:(డైలీ రిపోర్ట్): శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో మంగళవారం మన్నె నర్సింలు దంపతుల ఆధ్వర్యం లో అయ్యప్ప ఇరుముడి మరియు మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. పూజలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం కాలే యాదయ్య మాట్లాడుతూ 41 రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ , శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,గుత్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చీకటి యుగం నడుస్తోంది

న్యాయం జరిగే వరకు రైతుల గొంతుకను వినిపిస్తాం: శంకర్పల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి

శంకర్పల్లి డిసెంబర్ 17:(డైలీ రిపోర్ట్): రాష్ట్రంలో చీకటి యుగం నడుస్తోందని శంకర్పల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మండల, మున్సిపల్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భూములు కాపాడుతామంటూ లగచర్ల రైతులను అరెస్ట్ చేస్తుంటే సీఎం మాత్రం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కఠోర అన్యాయం నిలబడదని, న్యాయం జరిగే వరకు రైతుల గొంతుకను ప్రతిధ్వనిస్తూనే ఉంటామని రాసుకొచ్చారు. రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు, శేరిగూడ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గాజులగూడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, అశోక్ గౌడ్, ఫరీద్, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విష్ణు, వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరు నెలల అద్భుత పాలన

ఎంపీ మహేష్ కుమార్ కు ప్రజల దీవెన

ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఎంపీ మహేష్ కుమార్.

ఎంపీ పదవిని హెూదాగా కాకుండా బాధ్యతగా భావించిన మహేష్ కుమార్.

ప్రగతి బాటలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం.

ఏలూరు, డిసెంబరు 17 (డైలీ రిపోర్ట్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఏలూరు ఎంపీగా విజయం సాధించిన పుట్టా మహేష్ కుమార్ చట్టసభలో అడిగిపెట్టి ఆరు నెలలు పూర్తయింది. ప్రజలు కోరుకున్న ఎంపీ కాబట్టి వారి ఆకాంక్షల మేరకు సంక్షేమం, నిశ్చింతతో కూడిన ప్రగతి పాలనను మహేష్ కుమార్ అందిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కేంద్రం సహకారంతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నారు. ఎంపీ పదవిని హెూదాగా కాకుండా బాధ్యతగా భావించిన మహేష్ కుమార్ ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవికి వన్నె తెచ్చేలా ఏలూరు జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్పష్టమైన అవగాహనతో అవసరమైన నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడమే కాకుండా వినతి పత్రాలు అందజేశారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాబట్టిన నిధులతో ఆరు నెలల కాలంలోని ఏలూరును అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపారు. రైతులు, యువత సమస్యలను అవకాశం ఉన్నంత మేరకు పరిష్కరించారు.

పోలవరం ప్రాజెక్టుపై ఎంపీ ఫోకస్

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిర్వాహకం వల్ల మందగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు ఆదేశాలతో పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతపై ఎంపీ మహేష్ కుమార్ లోక్ సభలో తన గళం వినిపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12,500 కోట్లు మంజూరు కావడంలో ఎంపీ మహేష్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

అన్నదాతలకు అండగా నిలిచిన ఎంపీ మహేష్ కుమార్

పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టాలు చవిచూస్తున్నామని పామాయిల్ సాగు చేస్తున్న ఏలూరు ప్రాంత రైతులు ఎంపీ మహేష్ కుమార్ ఎదుట తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్నదాతల సమస్యను ఆలకించిన మహేష్ కుమార్ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఫలితంగా పామాయిల్ దిగుమతులపై 27.5 శాతం సుంకం విధింపు ద్వారా ప్రస్తుతం రైతన్నలకు రూ.20 వేలు గిట్టుబాటు ధర లభించింది. ఒక్క ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాకుండా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ప్రయోజనం చేకూరింది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పామాయిల్ సాగు చేస్తున్న రైతులు ఎంపీ మహేష్ కుమార్ ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు శాలువాలు కప్పి ఎంపీ కృషిని ప్రశంసించారు. తమ సమస్యను కూడా పరిష్కరించాలని వర్జినియా పొగాకు సాగు చేస్తున్న రైతులు చేసిన విజ్ఞప్తిని ఎంపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ కృషి ఫలితంగా వర్జినియా పొగాకు రైతులకు రూ.110 కోట్ల లబ్ధి చేకూరింది.

వందే భారత్ రైలు ఏలూరులో ఆగింది.

విశాఖపట్నం, సికింద్రాబాద్ నడుమ ఏలూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు ఏలూరు రైల్వే స్టేషన్ లో హాల్ట్ లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తికి గురయ్యారు. ఏలూరు నుంచి విశాఖపట్నం, సికింద్రాబాద్ వందే భారత్ రైలులో ప్రయాణించాలనే ఏలూరు జిల్లా ప్రజల కలను ఎంపీ మహేష్ కుమార్ సహకారం చేశారు. ఎంపీ కృషితో ఏలూరు రైల్వేస్టేషన్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు హాల్టు అనుమతి లభించింది.

యువతకు ఎంపీ మహేష్ కుమార్ బాసట

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువతకు బాసటగా నిలిచారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఏలూరులో భారీ జాబ్ మేళా నిర్వహించారు. విద్యార్హత, నైపుణ్యాలు కలిగిన యువతకు కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడేందుకు ఎంపీ చేయూతనందించారు.

వరద బాధితులకు ఎంపీ సాయం

సెప్టెంబర్ నెలలో భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితులకు ఎంపీ మహేష్ కుమార్ తన వంతు ఆర్థిక తోడ్పాటు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో ముందుకు వచ్చిన ఎంపీ మహేష్ కుమార్ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్కు అందజేశారు.

మున్సిపల్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి

కార్మికులకు యూనిఫాం ఇతర పనిముట్లు ఇవ్వాలి

మాటలు వద్దు మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచండి

డిసెంబరు 17 (డైలీ రిపోర్ట్): మున్సిపల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఆలోపు కార్మికులందరికీ పెరిగిన వేతనం వాటర్ సప్లై, బిల్ కలెక్టర్,ఆఫీసులో స్టాఫ్ కు, ఎలక్ట్రిషన్, కార్మికులందరికీ అమలు చేయాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంచార్జి ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్ గారికి, మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్న ,వీరి శ్రమను ప్రభుత్వలు గుర్తించక పొగ , ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పి ఆర్ సి లో కనీస వేతన 26,000 రూపాయలతో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వాలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు %ణాా% అమలు చేయాలని, కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు నిమిత్తం 30 వేలు ఇవ్వాలని తక్షణ సాయంగా ఆ కుటుంబానికి అదుకోవాలని కార్మికులకు వర్ష కాలంలో రెయిన్ కోట్లు,చలికాలంలో స్వెటర్లు,సంవత్సరానికి ఒక్కసారి తప్పనిసరిగా సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె,షులు ఇతర సామాగ్రిని అందించాలని, వివిధ విభాగాలలో పనిచేస్తున్న విభాగాల్లో చదువు మరియు వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా, సానిటరీ ఇన్స్పెక్టర్ గా కంప్యూటర్ ఆపరేటర్లు,గా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు కల్పించాలని,ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు 25 లక్షల బీమా చేపించాలి. పిఎఫ్ , ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో కొన్ని మునిసిపాలిటీలలో జమ చేయడం లేదని మున్సిపాలిటీ (అధికారులు) బాద్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు, అనారోగ్యాలకి గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సాయం అందించడం లేదు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. పెరిగిన వెయ్యి రూపాయలు కార్మికులందరికీ వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. పై డిమాండ్లన్నీ అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు.

మరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ఇచ్చిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేవరకు పోరాటం

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

కలెక్టరేట్ ఏవో కు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన దళితులు

డిసెంబరు 17 (డైలీ రిపోర్ట్): మరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు నాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ దళితులు కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ 2023 లో మరియాంపూర్ గ్రామ 50 మంది దళిత కుటుంబాలకు సర్వే నంబర్ 51 లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చింది. పండ్ల చెట్లను పెంచి వచ్చిన పండ్లు అమ్ముకొని స్వశక్తితో బతకాలని డిడిఎస్ స్వచ్ఛంద సంస్థ దళిత మహిళలను చైతన్యపరిచి వారి అభివృద్ధి కావాలని ఆశించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినారు. కానీ భూమి మీద దళితులకు ఎటువంటి హక్కు కల్పించలేదు అధికారులు కనీసం పహానిలో సైతం పేర్లు నమోదు చేయలేదని చెప్పారు కొంతమంది పెత్తందారులు చెట్లను నరికేసి దళితుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని అన్నారు నిరుపేద దళితులైన వీరికి వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో కొన్ని గ్రామాలలో ఇదే పథకాన్ని అమలు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు కానీ మరియాంపూర్ దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదు మరియాంపూర్ దళితులకు న్యాయం జరిగే వరకు అండగా కెవిపిఎస్ ఉంటుందని అన్నారు..గ్రామ దళిత రైతులు చంద్రమ్మ సత్తెమ్మ భీమన్న తదితరులు పాల్గొన్నారు

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar
HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707